# విధికృతం



**ఆడదంటే** అఘాయిత్యమంటారు. ఇవి ఆవాలని అనే మాటలు మాత్రం కావని నమ్మగలవా?"

డాక్టరు మధుసూదనంగారి వాక్యం తోటలోని ప్రశాంత ప్రకృతి ప్రసాదించే చల్లతనపు తియ్యని భావాల్ని నాశనం చేసిందనే చెప్పాలి. ఆయన చెప్పే దేవిటో అర్థం కానట్లు చూశాను.

"నరకం అంటూ ఒకటుందని నమ్మగలవా?" సంబంధం లేని ఈ రెండు ప్రశ్నార్థక వాక్యాలను ఆయన కొంచెం అసందర్భంగా అన్నట్లు తోచింది. నాకు. ఏదో ఒకటి సమాధానం చెప్పక తప్పదు కాబట్టి సందిగ్ధంగానే "ఏమో?" అన్నాను.

"ఒకప్పుడు ఉండేదేమో కాని, ఇప్పుడు మాత్రం ఉన్నట్లు లేదు. మానవుడు ఒక చేత్తో చేసిన పాపానికి మరో చేత్తో ఈ భువి పైనే శిక్ష అనుభవిస్తున్నాడు. ఇక నరకం అన్నది ఉందా లేదా అన్న ప్రశ్న ఉద్భవించదు."

అర్థమైంది నాకు. డాక్టరుగారేదో కథ చెప్ప బోతున్నారు. వేడి వేడి కాఫీని మెల్ల మెల్లగా చప్పరిస్తూ, "చెప్పండి" అన్నాను.

• • •

అందాన్ని మించిన తెలివి, తెలివిని మించిన అంతం


అనన్య సామాన్య ప్రచారం
గల తెలుగు వార పత్రిక
ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

**ఎలెక్ట్రిక్ అండ్ రేడియో గైడ్**

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్ మెకానిజం, ఎస్సెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్వయిజరీ, వైరింగ్, వగైరా పూర్తి కోర్సు నేర్చుకొనండి. ఇంకా, రు. 50/—లకు ట్రాన్సిస్టరు తయారుచేయుటం నేర్చుకొని ఎలెక్ట్రికల్ వర్కుషాపు ప్రారంభించండి. ( 800 బొమ్మలు ) రు. 12/50. వి.పి. పోస్టేజి రు. 2/—.

**Sangam Trading Co. (WAP-14)**
**Phapala, Aligarh.**

**పొడగరులు ఆకర్షింపబడుదురు**




పొడుగు పెరగండి. శాస్త్రీయ, రహస్య పద్ధతుల ద్వారా 6'' వరకు పొడుగు పెరగండి. స్త్రీలు, పురుషులు వయస్సు నియమము లేదు. అమెరికన్ ప్రచురణ 8/50 వి.పి.పి. చార్జీలు రు. 2/—

**కేశములు తెల్లపడటం ఆపండి యౌవనులుగా ఉండండి.** కొండమూలికలతో తయారైనది. తెల్ల కేశములను శాశ్వత స్వాభావిక నలుపు రంగుకు మార్చును. పూర్తి కోర్సు రు. 10-50 వి.పి.పి చార్జీలు రు. 2—నచ్చనిచో ధరవాపసు.

**M's. K C. BHARDWAJ (APW-H.S.),**
**Post Box No. 1257, DELHI-6.**

**50 రవ్వల మడత పిస్తోలు**

లైసెన్సు అవసరంలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, వన్యమృగాల బారినుండి మిమ్ము కాపాడుకొనండి. వనోత్సవాలకు, ప్రయాణాలకు, నాటకాలకు ఉపయోగ్యమైనది. 50 రవ్వలతో ఆటోమాటిక్ ఏర్పాటు. తేలికైనది.




మిరుమిట్లు గొలిపే మంట మిమ్ము ప్రమాదం నుంచి సురక్షితంగా ఉంచుతుంది. 50 రవ్వలతో నం. 33 వెల రు.13/50. జర్మన్ మాడల్ నం.99 వెల రు. 15/50. వి.పి.పి.చార్జి 2/50. తోలు కేసు రు. 3/50. అదనపు రవ్వలు నూరు రు.5.

**INDUSCO (WAP-13)**
Phapala, Aligarh.

# విధికృతం

గల రేవతి మా మావయ్య కూతురని నాకా ఊరు వచ్చిన తరువాత గాని తెలియదు. అందుకు కారణం బంధువులతో తెగ తెంపులు చేసుకున్న మా తల్లి కావచ్చు.

రివటలా సన్నగా, పొడుగ్గా ఉండేది రేవతి. ఆమె నవ్వితే నక్షత్రాలు మెరిసినట్లుండేది. చంద్రకాంతం పువ్వులు పకపకలాడినట్లుండేది. నేను కవిని కాను కాబట్టి ఆమె అందాన్ని సరిగా వర్ణించలేనేమో? కాని ఒక్కమాట మాత్రం నిజం. మొదటి రోజే ఆమె నన్ను అపరిమితంగా ఆకర్షించింది.

మా మావయ్యంటే నాకాట్టే గౌరవం లేక పోయినా రేవతిని చూట్టానికని తరుచూ వాళ్ల ఇంటికి వెడుతుండేవాడిని. రేవతికి నాటకాలంటే అపరిమితమైన ఇష్టం. కళా సేవంటూ అడ్డమైన నాటక సంస్థం చుట్టూ తిరిగేది. కొన్నిట్లో వేసేది కూడా. కథలు వ్రాసేది. సంగీతం పాడేది. టెన్నిస్ రాకెట్ పట్టుకొని రోడ్లలో ధీమాగా సైకిల్ తొక్కుతూ వెళ్లేది. కాని వీటన్నిటి కంటే నాకు ఆమెలో నచ్చిన గుణం మనసులోది ఉన్నదున్నట్లు సూటిగా ఒక్క ముక్కలో చెప్పడం.

ఉన్నట్లుండి ఒక రోజున అడిగింది రేవతి —

"మా హాస్పిటల్ చూడాలని ఉందోయ్" అని.

విస్తుపోయాను నేను. "రేవతీ, అదేమిటో తెలిసే మాట్లాడుతున్నావా ? మామూలు ఎగ్జిబిషన్‌లా కుష్ఠురోగుల ఆస్పత్రి చూడాలంటున్నావా? ఊరికి మూడు మైళ్ల దూరంలో ఎందుకు కట్టారనుకున్నావు? అసలు విజిటర్సుని రానివ్వరు; తెలుసా?"

"ఆమాత్రం నాకు తెలీక కాదు. నువ్వు డాక్టరువి. పర్మిషన్ తేగలవని అడుగుతున్నాను."

నేను ఎంత వాదించినా వినలేదు రేవతి. ఏకైక కుమార్తె అని మామయ్య చేసిన గారాబం మొండితనంగా రూపు చేసుకొని రేవతిలో దాగ కూర్చుంది. అసలు కుష్ఠురోగులను డాక్టర్లమయిన మేమే అసహ్యించుకొంటూ ఎందుకొచ్చిన బెడదరా అనుకుంటూ మా డ్యూటీ నిర్వహిస్తాము. రేవతి ఆస్పత్రి చూడాలన్నది ఎంతవరకు సమంజసమో నేను ఆలోచించలేదు గాని మొత్తానికి సరేనన్నాను. రేవతి జీవితం వెలసి వెలవెలా బోవటమే కాకుండా, చీకటి కోణాలకు ఆలవాల మవుతుందని ఆ రోజున ఏ భగవంతుడయినా నాకు కలలో కనుపించి చెప్పివుంటే ఏం చేసేవాడినో కాని . . . . ఉదయం ఎనిమిదింటికి మామయ్య ఇంటి ముందు కారు హారన్ మ్రోగించాను.

ఆకాశంలోని చెంగావి రంగు మబ్బులా మెల్లగా, వయ్యారంగా దిగి వచ్చింది రేవతి మేడమీద నుంచి. ఆమెకు తెలీకుండానే ఆమె కళ్లు మిలమిలలాడుతూ మంచు రేకులను దూసి పోస్తున్నాయి. ఉదయ భాస్కరుని లేత కిరణాలు ఆమె చెక్కిళ్లమీద పడి ఆమె సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

నన్ను చూసి ఓ చిరునవ్వు నవ్వింది. తలుపు తెరిచి లోపల కూర్చుని పోనివ్వమంది.

ఆలోచిస్తూ కారు కదిల్చాను. సన్నగా మెలికలు తిరుగుతున్న తారు రోడ్డుమీద హాయిగా సాగిపోతూంది కారు. ఒకసారి రేవతి వైపు, మరొకసారి బాట కిరుప్రక్కలా ఉన్న పచ్చని చెట్లను చూస్తూ హాస్పిటల్ వైపు కారు పరుగెత్తించ సాగాను.

నా హృదయం ఏదో మధుర భావనలతో నిండిపోయింది. ఆ భావం ఆమెకు అందించాలి. ఎలాగో తెలీటం లేదు. హృదయం తరుముతూంది. కాని పెదవులు విడివడటం లేదు.

"ఏమిటి?" అంది రేవతి.

"అబ్బే! ఏం లేదు" అన్నాను తడబడుతూ.

"అంత పరధ్యాన్నమైతే మనం హాస్పిటల్ చేరినట్లే!"

"అవును. పర. . . ధ్యాన్నమే!" అన్నాను.

రేవతి నావైపు అర్థం కానట్లు చూసింది. నేనేమీ మాట్లాడలేక పోయాను. కారు ఆస్పత్రి ఆవరణలోకి మళ్లించాను.

"ఎంత ప్రశాంత వాతావరణం!" అంది రేవతి.

"అవునవును! లోపల చూడు, ఎంత బీభత్స వాతావరణమో!" కారు దిగి మెట్ల వైపు దారి తీశాము.

"హలో మధూ!" ఎదురుగా నా కో—డాక్టరు రావు.

"హలో!"

"ఇవాళ నీ డ్యూటీ లేదుగా?" అన్నాడు.

"అవును కాని ఈమెవరంది మా శాంతా? డ్యూటీ పిలిపించింది."

"హస్పిటల్ చూడటానికా?"

అవునని తలూపింది రేవతి.

"విచిత్రమైన కోరికలు. అర్థం కాదు ఆడవాళ్ల మనస్తత్వం!" రావు అదోలా నవ్వాడు.

"మీరు రచయితల్లా ఉన్నారే!" అంది రేవతి.

రావు నవ్వి, "రండి హాస్పిటల్ చూద్దురు గాని. తరువాత మాట్లాడుకోవచ్చు" అన్నాడు.

ప్రత్యేకమైన దుస్తులు ధరించి, మొహాల కడ్డంగా బట్టలు కట్టుకొని రేవతిని వెంట పెట్టుకొని బయలుదేరాము నేను, రావు. మాట్లాడటానికి ప్రయత్నించవద్దని, రోగుల దగ్గరకు వెళ్లటం, మంచాలు మొదలయినవి ముట్టడం వంటివి చేయవద్దని ముందే చెప్పాను రేవతికి. హాస్పిటల్ అంతా చూపించాము. చివరికి వెనకాల వైపు ఉన్న పెద్ద హాలులో వరసగా పడుకొని ఉన్న రోగులను చూస్తూ నిల్చుండి పోయింది రేవతి. మొహానికి అడ్డంగా కట్టుకున్న బట్టకున్న కంతల్లోంచి ఆమె కళ్లు సానుభూతితో నిండి పోవటం గమనించాను. తిరిగి నా గదికి వచ్చాము. ఆమె మొహానికున్న గుడ్డ తీస్తుంటే అశ్రుపూరితాలయిన నేత్రాలు నన్ను ఆకట్టేశాయి.

"అందుకే ఆడవాళ్లు ఇలాంటివి చూడకూడదంటాను" అన్నాడు రావు.

"నేను ముందే చెప్పాను. వింటేగా?" కోపంగా చేతికున్న గ్లౌవ్స్ విసిరి కొట్టాను.

రేవతి తల వంచుకొంది. రావు ఫ్లాస్కులోని టీ పోసి తెచ్చాడు. రేవతి నెమ్మదిగా టీ తాగింది. ఆమెలో కొంచెం ఉత్సాహపు ఛాయలు కనుపించాయి.

కావాలని చేసినా, అప్రయత్నమే అయినా తప్పు తప్పే. తప్పు చేసినందుకు శిక్ష అనుభవించడం మాత్రం వేరు శిక్షించేది ఎవరో తెలియనూ తెలియదు. అమాయకులు శిక్ష అనుభవించడమూ కద్దు. కనుకనే మనిషి అతీతమైన శక్తిని నమ్మడం.

రావు అన్నాడు : "చూడండి. విచారించదలిస్తే జీవితంలో ఇంతకన్నా హృదయ విదారకరమైన ఘట్టాలెన్నో ఉన్నాయి. జీవితానికి కాకపోయినా ఇవి కథలకి, రచనలకి బాగా అనుకూలిస్తాయి. నన్ను డాక్టరు చేసిన భగవంతుడు ఊరుకోక రచయితగా కూడా మారుస్తున్నాడు. కథావస్తువులుగా ఈ కుష్ఠు రోగుల్ని అందించాడు !"

రేవతి ఉత్సాహంతో వింటూ మాటలను? తను కూడా రచయిత్రి కదా మరి? అక్కడి నుంచి వాళ్ళ చర్చ రచనల విషయంలోకి దిగింది. సానుభూతి, కరుణ రచన కెంత ప్రాధాన్యం కలుగజేసేవో చర్చించుకొన్నారు ఇద్దరూ కాసేపు.

నాకేమీ అర్థం కాలేదు. నా అవస్థ చూసి కాబోలు రేవతి, "ఇక వెళదాం" అంది. బయటికి బయలుదేరాము. రావు కారుదాకా వచ్చాడు. అతని ప్రవర్తన ఎందుకో కొంచెం విచిత్రంగా కనిపించిందారోజు ! అతని మాటల్లో కొంచెం గర్వం దాగి ఉందేమో అనిపించింది.

కారులో కూర్చున్నాము.

"వస్తానండి" అన్నాడు రావు.

"అలాగే !" అంగీకార సూచకంగా నవ్వింది రేవతి. ఆ నవ్వు మామూలుగా లేదు. నవ్వుకు అర్థం హృదయానికి సంబంధించిందంటారు గాని, ఆ ఒక్క నవ్వు నా హృదయాన్ని వెయ్యి ముక్కలు చేసింది.

"నవ్వే ఏమిటి పరధ్యానం ?" అంది రేవతి.

నా బాటు రేవతి ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. వేగంగా కారు పోనిచ్చాను.

* * * *

పాపపుణ్యాలన్నీ వరుసగా కష్టపడి గుచ్చి తయారు చేసిన హారం మరొకరికి నిర్దేశింప బడిందని తెలిసినప్పుడు కలిగే బాధే రావును, రేవతిని సాయంకాలం పార్కులో చూశాక కలిగింది నాకు. నా శరీరాన్నయితే స్వాధీనంలో ఉంచుకొన్నాను కాని మనసును అదుపులో ఉంచుకోలేక పోతున్నాను. మల్లె పందిరి కింద కూర్చుని పూల ఘుమ ఘుమ సువాసనల ననుభవిస్తూ, వయ్యారంగా తల ఊపుతూ అతనితో ఏదో అంటూంది రేవతి. కులాసాగా నవ్వుతూ ఏవో కబుర్లు చెబుతున్నా డతను. ఉద్విగ్నమైన భావాలు, ఉగ్రరూతలూగే వయసులో జీవిత అశ్వాల కళ్ళెం చేపడితే జీవన రథం ఎటు మళ్ళుతుందో చెప్పలేము. వాళ్ళు కూర్చున్న వేపు కూడా వెళ్ల బుద్ధి పుట్టలేదు. నాలో అసూయో, ద్వేషమో దాగి ఉన్నదనిపించింది నాకు. చరచరా అక్కడి నుండి క్వార్టర్సు వైపు దారి తీశాను. ఆనాటినుంచి మామయ్య ఇంటికి వెళ్లటం మానే శాను. రావు హాస్పిటల్లో మామూలుగానే మాట్లాడే వాడు. నాకెందుకో పూర్వం కంటే హుషారుగా ఉన్నాడనిపించింది.

మరొకసారి హోటల్లో చూశాను వాళ్లను. దగ్గరగా ఉండటంచేత వాళ్ల కళ్లబడక తప్పిందికాదు.

"ఏమోయ్, బొత్తిగా వల్లపూనవై పోయావ్!" అంది రేవతి.

ఏమని సమాధానమివ్వను ? నిర్లిప్తంగా నవ్వి ఊరుకొన్నాను.

"హలో, రేవతీ! ఇక్కడున్నావేం ?" రేవతి దగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చున్నాక చూశానతన్ని.

అచ్యుతరావు !

అచ్యుతరావు కాలేజీలో లెక్చరరు. నాకూ అతనికీ ముఖ పరిచయం మాత్రమే.

"ఓహో డాక్టరు గారూ! మీరూ ఇక్కడే ఉన్నారే! మా రేవతి మీకెల్లా తెలుసు ?"

నేను చెప్పాను. అచ్యుతరావు అదోలా మాట్లాడు తున్నాడు. అతను పక్కన రావు ఉన్నట్లు గమనించటం లేదు. అతని కళ్ళు రేవతిని ఆప్యాయంగా గమనించటం, ఆవిడ మీదేదో అధికారం ఉన్నట్లు అతను మాట్లాడటం నాకంటే రావు నెక్కువ ఇరుకులో పెట్టినట్లుంది. కాసేపు వాగేసి పని ఉందంటూ వెళ్లిపోయాడు.

మనసులో వెలుగుంటే ఎంత చీకటి నయినా భరించవచ్చు ! కాని ఆ మనసులోని ప్రణయ జ్యోతియే దేదీప్యమానంగా వెలిగినపుడు దాని కాంతివల్ల ఒక్కొసారి అంధులమై పోవచ్చునన్న సత్యం, రేవతి, అచ్యుతరావు వెళ్లగానే "బ్రూట్ !" అని గట్టిగా అనటంతో స్థిరమయింది.

అంగీకార సూచకంగా రావు తల ఊపుతున్నాడు. ఏమిటన్నట్లు చూశాను.

"వీడికే నాన్నగారు నన్ను అంటగడతా మను కుంటున్నది. చూడు, ఎల్లా వాగుతాడో — అపుడే నేను వాడి పెళ్లామయిపోయినట్లు! ఛీ సభ్యత లేదు." విచారం, కోపం మిళితమైన కంఠంతో అంది రేవతి.

విషాదంలో వినోదంలా నాకు కొంచెం ఈ విషయం ఆనందాన్నిచ్చిందనే చెప్పాలి. మా మామయ్య పట్టు పట్టాడంటే అయి తీరవలసిందే! ఇక చూడాలి రేవతి ప్రణయ గాథ అనిపించింది నాకు. తను పొంద లేనిది ఎదుటివాడు కూడా అందుకోలేక పోతే పడే ఆనందమే హాస రూపం దాల్చి నా మొహంపై వెలిసింది. రేవతి ప్రణయ గాథ విషాదాంతం కావాలని తపిస్తూ క్వార్టర్సుకు వచ్చిపడ్డాను.

రెండు మూడు నెలలు మామూలుగానే గడిచి పోయాయి. రేవతి విషయంలో నా కింతకు ముందటి ఉత్సాహం లేదుగాని ఏదో రకమయిన కుతూహలం మాత్రం ఉండేది. నేననుకున్నట్లే మామయ్య రావుతో రేవతి వివాహాన్ని అంగీకరించలేదు. రేవతి అచ్యుతరావును పెళ్లాడటానికి ససేమిరా అంగీకరించ లేదు. కాని మామయ్య బలవంతం ఎక్కువైంది. రావు మీద నాకు మాత్రం అదో రకపు కోపం ఉండేది.

ఎమ్. ఆర్. ప్రసాద్

ఇక్కడితో కథ ఆగిపోయినా, ఏదో విధంగా ముడిపడినా బాగుండేది. అలా అయితే నేనీ సంగతి నీకు చెప్పవలసిన అవసరమే ఉండేది కాదు.

ఆ రోజు నాకు బాగా జ్ఞాపకం. మిట్ట మధ్యాహ్నం. హోరున వర్షం కురుస్తూంది, ప్రకృతి దుఃఖిస్తూందా అన్నట్లు. భోజనాలకని భోజనశాలకు తీసుకు వెళ్లిన రోగులను వర్షంచేత అక్కడే ఉంచవలసి వచ్చింది. నా గదిలో టేబిలు మీద కాళ్ళు పెట్టుకొని, కిటికీ గుండా స్త్రీ జీవితంలా రంగుల నలుముకొన్న ఇంద్రధనుస్సును చూస్తూ కూర్చున్నాను.

తీరగా దూరాన ఏదో బాధాకరమైన కేక. ఉలిక్కి పడి లేచాను. ఎందుకో మనస్సు అదోలా అయింది. ఇద్దరు మేల్ నర్సులను తీసుకొని, గొడుగులు వేసుకొని బయలుదేరాను అటుగా. ఆ ఈదురు గాలిలో, వాన ధారల్లో, రాతి ప్రదేశాల మీదుగా నడుస్తూ అరగంట ఆలస్యంగా చూశాము ఆ ఘోర దృశ్యాన్ని !

రక్తపు మడుగులో రావు పడి వున్నాడు. నీళ్లతో కలిసి రక్తం సెలయేరులా ప్రవహిస్తూంది! నాడి చూశాను. లాభం లేదని తెలిసినా, అచేతను డయిన రావును ఎల్లాగో హాస్పిటల్‌కు చేర్చాను. గాయాన్ని కడిగి, కట్టుకట్టి రెండు ఇంజక్షన్లు ఇచ్చాను. రక్తమెక్కించటానికి ప్రయత్నిస్తుండగా రావు శాశ్వతంగా కళ్ళు మూశాడు.

నాకు ఆలోచించటానికి ఏమీలేదు. కాని ఎందుకో అర్థం కాని ఒక రకమయిన బాధ బయలు దేరింది. నా అనుభవంలో ఎన్నో చావులూ, ఇంతకంటే ఘోర దృశ్యాలూ చూశాను. కాని రావు మరణం మాత్రం అతనిపై నాకెంత కోపం ఉన్నా అంతులేని వ్యథకు నన్ను గురి చేస్తూంది. అందుకు కారణం రేవతే కావచ్చు !

పోలీసులకు ఫోను చేశాను. యథావిధిగా తంతు జరిగిపోయింది. రావు మనీపర్సు, చేతి గడియారం లేవు. ఎన్‌క్వయిరీ ముగిసేటప్పటికి నాలుగు గంట లయింది. పోలీసులలా వెళ్లారో లేదో అసిస్టెంటు సర్జన్ నా దగ్గరకు పరిగెత్తుకు వచ్చాడు.

"సార్, కుష్ఠు రోగుల గదిలో మంచం మీద ఎవరో వెనకాల తలుపునుంచి వచ్చి పడున్నాడు, సార్! మనిషి స్పృహలో లేడు...."

"గుడ్ గాడ్!" గట్టిగా అరిచాను. "పడి వుంటే చూస్తూ ఊరుకున్నావా? ఆ వెనకాల తలుపు వెయ్యమని నీకెన్ని మాట్లు చెప్పాను? అతనికి స్పృహ తెప్పించి, రెండు ఏంటీ ఇంజక్షన్లు ఇచ్చి పంపెయ్యండి! ఈ విషయం తెలిసిందంటే మనలని ప్రాసిక్యూట్ చేసినా అడిగేవాడుండడు!"

అసిస్టెంటు సర్జన్ పరిగెత్తాడు. మరొక

## ఆంధ్ర ప్రభ

**సచిత్ర వారపత్రిక**

**1965, నవంబరు 1 నుంచి**

**కొత్త ప్రకటన రేట్లు**

**కాజువల్ :** కాలం సెం. మీ. 1 కి 7—50

**కంట్రాక్టు:** కాలం సెం. మీ. 1 కి రు. 6—80

(250 సెం. మీ. లు, ఆపైన)

(ప్రకటనకు కనీస స్థలం సిం. కాలం— 5 సెం. మీ. లు)

**అట్ట పేజీలు**

**4 వ పేజీ-రెండు రంగులు**

**కాజువల్ :** ప్రకటన 1 కి రు. 1100/—

**కంట్రాక్టు :** ప్రకటన 1 కి రు. 950/—

(కనీసం 6 ప్రకటనలు)

**2 వ పేజీ, 3 వ పేజీ—**

**ఒక రంగు**

**కాజువల్ :** ప్రకటన 1 కి రు. 700/—

**కంట్రాక్టు :** ప్రకటన 1 కి రు. 600/—

(కనీసం 6 ప్రకటనలు)

**కొలతలు :**

కాలం వెడల్పు 5 సెం. మీ.

కాలం నిడివి 23 సెం. మీ.

పేజీకి 3 కాలంలు

**ఇతర వివరములకు దిగువవారికి వ్రాయండి:**

**అడ్వర్టయిజ్‌మెంట్ మానేజర్,**

**ఆంధ్రప్రభ**

**సచిత్ర వారపత్రిక**

**ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2**


# విధికృతం

రోజవుతే నేనే వెళ్లి ఈ విషయం కనుక్కొనే వాడిని. ఎవడో ఆ దౌర్భాగ్యుడు! వాడికి కుష్ఠు రోగం రాదూ మరి! ఏమిటి భగవాన్, ఈ రోజు ఇలా చేశావ్!

నా బుర్ర బ్రద్దలవుతూంది. నా సర్వీస్‌లో ఇంత భయంకరమయిన రోజు మరొకటి లేదు. రావు మరణ వార్త రేవతి మీద ఎంత దెబ్బ తీస్తుందో! అసలు రావును ఎవరు చంపారు? ఇక నయినా రేవతి నన్ను ప్రేమించగలదా? ఛీఛీ! ఏమిటీ ఆలోచన? రావు రక్త పంకంలో నా ప్రణయ దీపాన్ని వెలిగించాలా! అర్థంకాని ఆవేదనా, ఆందోళనా నన్ను ముంచివేశాయి. విశ్రాంతి కావాలి! నా హృదయానికి శాంతి కావాలి! ఆ ఊళ్లో ఉంటే అది లభ్యం కాదు. రెండు నెలలు సెలవు పడేసి బయలుదేరాను స్వగ్రామానికి.

* * * *

కాలం గాయాలను తేలికగా మాన్పుతుందంటారు. కాని నా విషయంలో మాత్రం అది అబద్ధమైంది. రెండు నెలలు ఎప్పుడు గడిచిపోతాయా, రేవతి ఎల్లా ఉందో ఎప్పుడు చూద్దామా అని అనిపించేది అప్పుడప్పుడూ. ఎలాగయితేనేం ? తిరిగి హాస్పిటల్‌లో చేరిన మొదటి రోజే రేవతి ఇంటికి వెళ్లాను. ఆమెలో అంత మార్పేమీ లేదు. కాని మొదట్లోని ఉత్సాహం, చిలిపితనం కనిపించలేదు. ఒక దానికొకటి సంబంధం లేనట్లు అర్థం పర్థం లేకుండా మాట్లాడింది.

మామయ్య చెప్పాడు. రావును డబ్బుకోసం, బంగారు రిస్టువాచి గొలుసుకోసం ఎవరో చంపారని నిర్ణయించారట. ఆ ప్రాంతంలో దొంగతనాలు మామూలేనట! రేవతి వివాహం సంగతి అడిగాను. అచ్యుతరావును చేసుకోవటం మామయ్య కిష్టమయినా రేవతి దగ్గరినుంచి సమాధానం లేదట! పైగా అచ్యుతరావు ఇప్పుడు ఊర్లో లేడట! ఎక్కడికెళ్లాడో, ఎప్పుడు వస్తాడో తెలీదట.

నాకు నవ్వొచ్చింది! బాగుంది. మళ్లీ రేవతి, నేను మిగిలాము!

జీవితం యాంత్రికంగా సాగి పోతూంది. జరిగిన అనుభవం కొత్తదనం కోసం తాపత్రయ పడటం కూడా అవివేకమే నంటూంది. అందుకోలేని ఫలాలకు అర్రులు చాచినందుకు భగవంతుడు విధించిన శిక్షలా, నిశ్శబ్దంగా అర్థహీనంగా గడిచిపోతున్నాయి రోజులు!

హాస్పిటల్‌లో కొత్తగా కుష్ఠు రోగి ఒకడు అడ్మిట్ అయ్యాడు. వచ్చిన రోజునే నాకోసం అడిగాడట. వెళ్లి చూశాను. భయంకరంగా ఉంది అతని పరిస్థితి. ముక్కు, చెవులు ఆ దీర్ఘవ్యాధి కబంధ హస్తంలో లీనమై పోయాయి. రోగి పక్కన స్టూలు వేసుకొని కూర్చున్నాను.

"డాక్టర్! నన్ను గుర్తించారా?" ఎక్కడో విన్న కంఠం! ప్రయత్నించాను కాని, ఫలితం లేక పోయింది.

అతను నవ్వాడు. ఆ నవ్వు వికృతంగా ధ్వనించింది.

"అవును. నే చేసిన పాప ఫలం! నేను, డాక్టర్, నేను. అచ్యుతరావుని."

"అచ్యుతరావు!" నిశ్చేష్టుడినై పోయాను.

అచ్యుతరావు నవ్వాడు. మళ్లీ నవ్వాడు! హృదయ విదారకంగా నవ్వాడు!

"ఈ గతేమిటి మీకు?"

"అడిగారు కదూ? అవును. అడుగుతారని నాకు తెలుసు. చెప్పాను కదా, డాక్టర్? పాపఫలం! చేసిన పాపాన్ని ఒప్పుకొన్నా నా జన్మకి నిష్కృతి లేదేమో ? నేనిక ఎక్కువ కాలం బ్రతకను! దాచటం దేనికి? ఇది రావును చంపినదాని ఫలితం డాక్టర్!"

స్తంభీభూతుడినై పోయాను! నేను చూస్తున్నది కలో, నిజమో అర్థం కావటం లేదు.

అతను నవ్వుతున్నాడు!

"నువ్వు పిరికివాడివి, డాక్టర్! రేవతిమీద ప్రేమ నీలోనే దాచుకొన్నావ్! లేకపోతే— పోనీలే ! నేను చేసింది సాహసకార్య మనుకోటం దేనికి ? చూశావా, డాక్టర్, చివరి ఘడియల్లో కూడా నా అంతరాత్మ పశ్చాత్తాప పడటం లేదు. రావు తలని రాతితో ఛిన్నాభిన్నం చేశాక అతని వాచీని, పర్సుని జేబులోకి వేసి రేశాను. అప్పటికే నాలోని శక్తి పోయింది. డాక్టర్, స్పృహలేక ఆందోళనావేశాలతో హాస్పిటల్ వెనక తలుపు గుండా ఆ వర్షంలో దూసుకు వచ్చి ఓ కుష్ఠురోగి ఖాళీ మంచం మీద పడిపోయాను. నాలోని తెలివి ఏమయిందో.....హ్హాహ్హాహ్హా! నా పాపాని కిప్పుడే ప్రాయశ్చిత్తం జరిగింది కదూ?"

నాకా రోజు అసిస్టెంట్ సర్జన్ చెప్పిన విషయం జ్ఞాపకం వచ్చింది! అంత రోగంతో బాధ పడుతున్నా అతనిమీద నాకు సానుభూతి, దయ కలిగాయి. విసురుగా లేచి వెళ్లి పోలీసులకు ఫోను చేశాను.

తరువాత కథ చిన్నదే! పోలీసులకు శ్రమ ఇవ్వకుండానే అచ్యుతరావు వారం రోజుల్లో జీవనయాత్ర చాలించాడు.

నాకా స్థలంమీద, పరిసరాలమీద పట్టరాని ద్వేషం పుట్టింది. ఆస్పత్రిలో డాక్టరు బ్రతుకు మీద అంతులేని రోత కలిగింది. మరునాడే రాజీనామా పడేసి మరో ప్రపంచంలోకి శాంతి నన్వేషిస్తూ బయలుదేరాను.

* * *

"ఏమిటి అల్లా చూస్తున్నావు! కథ అయి పోయింది." డాక్టరు మధుసూదనం గారి మాటలతో ఉలిక్కి పడ్డాను.

"మరి రేవతి ఏమైంది?" ప్రశ్నించాను.

"ఏమై ఉంటుందంటావు?" అన్నారాయన.

"శరత్ నవలల్లోలా చనిపోలేదు కదా?" ఆత్రుతతో ప్రశ్నించాను.

ఆయన విషాదంగా నవ్వారు. "అప్పట్లో ఏమైందో నేనంతగా పట్టించుకోలేదు. కాని ఈ మధ్యన ఆ హాస్పిటల్‌లో నర్సుగా చేరిందని మాత్రం తెలిసింది " అన్నారు. ★